
# పుణ్యభూమి

**–గోల్కొండ నాగరాజ్**

ఈ విశాల భారతాన్ని చుట్టి రావడం అతనికి కొత్తేమీ కాదు. అతను సందర్శించని పుణ్యక్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ప్రదేశాలు దాదాపు లేవనే చెప్పొచ్చు.

తన దేశాన్ని, దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించడానికై దేశభక్తి పెంపొందేలా నవ భారత యువకులను తీర్చడమే లక్ష్యంగా తనకిష్టమైన 'ఉపాధ్యాయ వృత్తిని' చేపట్టాడు.



తన జీవితంలోని మాధ్యమిక కాలమంతయూ బాలలను భావిపౌరులుగా తీర్చిదిద్దుటకు దేశ రక్షణకై, పరోక్షంగా నిరంతర పరిశ్రమకు వెచ్చించాడు.

అటు పిదప ఈ భారతావని విశ్వరూప దర్శనకై పర్యటల్ని సాగించాడు.

తన పర్యటనల్లో తన 'భారతి'ని చూసి విపరీతానందాన్ని పొంది పొంగిపోయేవాడు.

పదే పదే తన చొక్కా ప్రక్క జేబులోని చిన్న మూడు రంగుల జాతీయ జెండాకాగితాన్ని తీసి ముద్దాడుతూ మురిసిపోయేవాడు.

వెనువెంటనే విపరీతంగా బాధపడిపోయేవాడు. కృంగిపోయేవాడు కుమిలిపోయేవాడు. గత స్మృతుల దొంతరలను తిరిగి గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తుండేవాడు.

తను దేనికోసమైతే తన జీవిత కాలాన్ని వెచ్చించాడో తను ఏ కలల్ని కన్నాడో అవన్నీ కల్లలే అయ్యాయని బాధపడిపోయాడు.

ఎవరి ఓదార్పుకు నోచుకోని ఒంటరి బాటసారి అతను. అంతలోనే ఈ గడ్డపై జన్మనెత్తి భారత భూమిని పునీతం చేసిన మహామహులను గుర్తుకు తెచ్చుకొని, తనకు తాను బాధల్లో ఆనందాన్ని ఆస్వాదించేవాడు.

వెంటనే నేటి దుస్థితికీ దురాగతాలకు పుట్టుక నిచ్చి, 'పుణ్యభూమికి' తెచ్చిచిచ్చుపెడ్తోన్న ఘరానా నాయకులపై అంతర్మథనంలో విరుచుకుపడిపోయేవాడు.

ఈ మానసికావస్థలో అతను కాశ్మీరుకి బయలుదేరాడు.

అప్పటికే తన యాత్రలో ఎన్నో చేదు అనుభవాల్ని పొందిన తను, ఈ ఉత్తర భారతదేశ యాత్రలో ఎన్నో నగ్న సత్యాల్ని వింటూ, వీక్షిస్తూ వెళుతున్నాడు.

తను గతంలో ఎన్నోసార్లు సందర్శించి, తనకు అతిగా ఇష్టమైన గొప్ప యాత్రాక్షేత్రంగా భావించే అమర్‌నాథుని

సన్నిధిలో అపరిమిత పరవశుడై వెనుదిరిగేవాడు.

ఆ భగవంతుని విచిత్రలీలకు ఆశ్చర్యంతో పాటు అపారమైన భక్తి ప్రపత్తులను వెలిబుచ్చేవాడు.

నేడు తను మరోసారి ఆ 'హిమలింగ' దర్శనమై. వెళదామనే లోపు, దారి పొడుగునా భద్రతా దళాల పహారా గూర్చి విని నిశ్చేష్టుడయ్యాడు.

స్వేచ్ఛా భారతావనికి పహారా ఉండాల్సిన 'సైనికుడు' తన దేశంలోని ఒక ప్రదేశానికి పహారా కాచుకోవడం అతన్ని బాగా కదిల్చివేసింది.

తీవ్రవాద విలయతాండవాన్ని, వికృత రూపాన్ని చూస్తూ నిస్సహాయుడై, నిండా తమస్సుతో నిండిన మనస్సును అదుపులో ఉంచడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని అతని వశం కావడంలేదు.

అందాల కాశ్మీరమంతా నెత్తుటి గ్లేసియర్లై పారుతుంటే హిమ గిరులన్నీ 'రుధిరసిరు'లైనట్లు తనకు అగుపిస్తు న్నాయి.

అలనాటి తన యాత్రలో ఆ ప్రాంతమంతా ఎంతో ప్రశాంతతను అందిస్తే, అదే ప్రాంతం నేడు అశాంతికి నిలయంగా మారిపోయింది!

ఉన్నట్లుండి పిచ్చికేకలు వేస్తూ పరుగులు తీశాడు.

యాత్రికుల రక్షణకై పహారాలో ఉన్న సైనికుడొకడు అతని స్మృతిఫలకంపై, గత యాత్రల తరంగాలు కొన్ని కదలాడుతూ వెలుతున్నాయి.

మగతలోనే ఏవేవో అరుస్తున్నాడు. కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకు పుణ్యక్షేత్రాలు, పునీత ప్రదేశాలన్నింటినీ పేరు పేరునా కలవరిస్తున్నాడు.

అపస్మారక స్థితిలో అతని ప్రవర్తనకి డాక్టర్లు ఆశ్చర్య పోయారు. ఇతని బంధువుల గురించి తీవ్ర ఆరాతీసినా చివరకు నిరాశే మిగిలింది.

అతనికి చికిత్స చేయడం వీరివల్ల కాలేదు. అతని అంతర్మథనం తాలూకు మాటలు ఇంకా ` ుపడు తున్నాయి.

ప్రస్తుతం అతను 'మోక్షమార్గం' గూర్చి మాట్లాడుతూ తన 'కాశీయాత్ర'ను జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాడు.

నాటి నేటి కాశీ క్షేత్రం గురించి అక్కడే శవాలతో పేరుకుపోయి పుష్టిగా కలుషితమైన పరుగు తీస్తొన్న పవిత్ర తీర్థ గంగా జలం గురించి మాట్లాడుతున్నాడు.

డాక్టర్లు అనుక్షణం అతని ఆరోగ్యాన్ని కనిపెడుతూ-నే ఉన్నారు.

అటుగా వెలుతున్న ఒక సైనిక ఉన్నతాధికారి దృష్టి హటాత్తుగా ఇతనిపై పడి ఆందోళనగా అతని మంచాన్ని చేరాడు. అప్పటికిగాని పోల్చుకోలేక పోయాడు అతడు. తన మాష్టారేనని.

"మాష్టారూ! మాష్టారూ!!" ఆప్యాయంగా పిలిచాడు. నోట దేశాభిమానంతో నిండిన మాటలేతప్ప మరో మాట లేదు. ఆ అధికారికి మాష్టారుగారి గతం, తన గతం గుర్తుకు రాసాగాయి.

సైనికాధికారి అభ్యర్థన మేరకి డాక్టర్లు విశ్వప్రయత్నం చేశారు. మాష్టారు కళ్ళు తెరిచారు. తన శిష్యుణ్ణి గుర్తు పట్టలేకపోతున్నాడు. ఎదురుగా ఉన్న ఒక సైనికుడన్నది మాత్రం గ్రహించి అమితానందంతో తన చివరి కాంక్షను ఎంతో ఉద్వేగంతో అతనికి మొర పెట్టుకున్నాడు.

"నాయనా! ఈ దేశం అనాదిగా ఎంతో సంస్కృతీ సాంప్రదాయాల్ని మూటగట్టుకొని పుణ్యాత్ములచే పునీతమై 'పుణ్యభూమి'గా వెలుగొందింది.

ఎందరి కబంధ హస్తాలనుండో విడినడి 'స్వేచ్ఛా విహంగ'మై వినీలా కాశంలో తిరుగాడుతోంది.

ఆ విహంగపు రెక్కలను దేశద్రోహులు రాజకీయ రంపంతో తెగనరికే ప్రయత్నంలో జీవిత సైనికుడిగా నీవు ఆ 'విహంగానికి స్వదేశ ద్రోహుల నుండి విముక్తి ప్రసాదించి శత్రువులకు సింహ స్వప్నమై నిలువు.

రక్త తర్పణం కావించి ఈ 'విశాల భారతాన్ని' రక్షించు. నా ఈ చివరి కోరికను తీర్చు నాయనా!!" అంటూ తన చొక్కా జేబులోని జెండా కాగితాన్ని తీసి రెండు చేతుల్తో కళ్ళకు అద్దుకుంటూ తుదిశ్వాస వదిలాడు.

వెలుగులోకిరాని ఆ మహామహుడికి పాదాభివందనం చేసి గురువు చేతుల్లోని కాగితపు జెండాను తన చేతుల్లోకి తీసుకుని గురువాజ్ఞ గుర్తుకు తెచ్చుకుని లక్ష్య సాధనకై ముందుకు కదిలాడా భారతమాత ముద్దుబిడ్డ.

★



గోల్కొండ నాగరాజ్
మొగిలిపేట,
కరీంనగర్ - 505 331.


## తెరమరుగైన సుత్తివేలు

నాలుగు స్తంభాలాట చిత్రం ద్వారా పాపులర్ అయిన సుత్తివేలు ఈ మధ్య సినిమాల్లో కనిపించడం లేదు. ఒకట్రెండు సినిమాల్లో మాత్రమే నటిస్తున్నాడు.

పేదరికం వల్ల ఒకప్పుడు జీవితాన్ని ఎంజాయ్ చేయలేదని సిన్సియర్‌గా చెప్పుకునే సుత్తివేలు తన అమ్మాయిలకు పెళ్ళి వయసు వచ్చేలోగా కన్యాశుల్కం రావాలని ఉందంటున్నారు. -సాకేత్






కెంచు చిన్నన్న, కార్టూనిస్ట్, పోస్ట్:చిన్నమెట్‌పల్లి, మం:కోరుట్ల, జిల్లా: కరీంనగర్.